ఈనాడు మంగళవారం మార్చి 4, 2025

# విద్యాసంస్థలన్నీ సాంకేతికత వినియోగిస్తే మేలు

ఈనాడు,హైదరాబాద్: పరిశోధనలు, నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అధ్యాపకులు విధులు నిర్వహించాలని, ప్రభుత్వ విద్యా సంస్థలకు న్యాక్ గుర్తింపు ప్రామాణికమని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో సోమవారం జరిగిన అధ్యాపకుల జాతీయ కార్యశాలలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. పదమూడు వందలకు పైగా అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. సంప్రదాయ విద్యాసంస్థలన్నీ సాంకేతికను అందిపుచ్చుకోవాలన్నారు.



ప్రసంగిస్తున్న ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**సవాళ్లను ఎదుర్కొందాం:** విద్యారంగంలో డిజిటల్ సవాళ్లను అధిగమించేందుకు అవసరమైన సన్నద్ధతకు న్యాక్ మూల్యాంకన అవగాహన ప్రక్రియ చేపట్టామని ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగురం అన్నారు. తగిన పరిష్కారాలతో విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సింది అధ్యాపకులేనన్నారు. ఓయూ రిజిస్ట్రార్ ఆచార్య జి.నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగంలో మార్పులపై అవగాహన కోసం అధ్యాపకులకు ఈ కార్యశాల ఉపయోగపడుతుందన్నారు. యూజీసీ వ్యవహారాల డీన్ ఆచార్య బి.లావణ్య ఇతర ఆచార్యులు హాజరయ్యారు.

# NAAC accreditation vital for enhancing HEIs' credibility: TGCHE chairman

HANS NEWS SERVICE
HYDERABAD




PROF V Balakista Reddy, Chairman, of the Telangana Council of Higher Education (TGCHE), emphasised the crucial role of NAAC Accreditation in ensuring the quality and credibility of educational institutions.

He addressed as Chief Guest to the inaugural session of a three-day National Workshop on NAAC Accreditation and Outcome-Based Education through AI-Powered Digital Learning at Osmania University on Monday.

The workshop, held at the Tagore Auditorium, attracted over 1,300 participants from across India, underscoring the significance of this event in shaping the future of higher education. He highlighted the alarming statistics that out of 1,278 universities and over 50,000 colleges, only 10% have achieved national-level accreditation. In Telangana, the situation is equally concerning, with only 260 out of 2,083 colleges accredited, accounting for a mere 12 per cent.

Prof Reddy stressed that these numbers underscore the urgent need for improvement in the quality and credibility of educational institutions. While highlighting the background of NEP 1968, 1986 & 2020 in promoting Higher Education, particularly the new NEP 2020 he expressed concerns about the impact of globalisation, liberalisation, privatisation and digitalisation and their impact on the education ecosystem. Furthermore, he discussed the significance of international treaties like WTO/GATS and their implications on the education sector worldwide.

According to Prof Reddy, Covidisation also referred to as the COVID pandemic had a profound impact on the global education landscape, surpassing the effects of liberalization, privatization, and globalization. This highlights the need for educational institutions to adapt and evolve in response to changing global circumstances.

Prof Reddy appreciated the organisers' efforts in conducting the workshop on a grand scale and highlighted the importance of adapting to the changing education system. He was joined by other dignitaries, including Prof Kumar Molugaram, Hon'ble Vice-Chancellor, Osmania University, and Prof. Naresh Reddy, Registrar, OU.

The workshop aims to equip faculty members with the knowledge and skills required for NAAC accreditation, outcome-based education, and the effective use of AI-powered digital learning tools.

నవతెలంగాణ మంగళవారం 4 మార్చి 2025

# విద్యారంగం డిజిటల్ విద్యావిధానాన్ని అందిపుచ్చుకుంది

- **ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ. బాలక్రిస్టా రెడ్డి**



**విద్యా రంగంలో మార్పులకు అనుగుణంగా, సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపు కోసం జరిగే మూల్యాంకన ప్రక్రియలో అధ్యాపకులను సన్నద్ధం చేసేందుకు సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో 'న్యాక్ అక్రిడిటేషన్, అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ త్రూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పవర్డ్ డిజిటల్ లెర్నింగ్' అనే అంశంపై మూడు రోజుల కార్యశాలను ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరంతో కలిసి ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ.బాలకృష్టా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పదమూడు వందలకు పైగా అధ్యాపకులు హాజరైయ్యారు. వారిని ఉద్దేశించి ప్రొ. బాలకిష్టారెడ్డి ప్రసంగించారు. ఆధునికత కారణంగా విద్యారంగంలో సంచలన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, అందుకు అనుగుణంగా సంప్రదాయ విద్యాసంస్థలు సాంకేతికను అందిపుచ్చుకుని కాలానుగుణంగా మారాలని సూచించారు. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రయివేటీకరణ ఫలితాలను మనం చూస్తున్నామన్న ఆయన ఆ తర్వాత వచ్చిన కొవిడ్ సంక్షోభం విసిరిన సవాళ్లను అధిగమించి, విద్యారంగం డిజిటల్ విద్యావిధానాన్ని అందిపుచ్చుకుందని అన్నారు. అధ్యాపకులు సైతం ఆధునికత సహకారంతో విద్యార్థులకు నైపుణ్యాలను అందించాల్సి ఉందని గుర్తు చేశారు. ఈ మూడు రోజుల జాతీయ కార్యశాల ద్వారా ఓయూ పరిధిలోని ప్రతి అధ్యాపకుడికీ న్యాక్ ప్రక్రియను పరిచయం చేయటం, న్యాక్ మూల్యాంకనానికి సన్నద్ధం చేస్తున్నామని ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరం అన్నారు. న్యాక్ అక్రిడిటేషన్ నాలుగో సైకిల్‌కు ఈ కార్యశాల ఉపయోగపడుతుందని, విద్యారంగంలో వస్తున్న డిజిటల్ సవాళ్లను అధిగమించేందుకు అవసరమైన సన్నద్ధతను అందిస్తుందని ఆయన వివరించారు. ఇందుకు నైపుణ్యాధారిత విద్య, ఇంటర్న్‌షిప్స్, అంకురాల ఏర్పాటు, పరిశ్రమలతో కలిసి పనిచేయటం, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ దృక్పథాన్ని కొనసాగిస్తూనే అంతర్జాతీయ సంస్థలతో పరస్పర అవగాహనా ఒప్పందాలు చేసుకోవటం ద్వారా ప్రపంచ స్థాయి విద్యా విధానాలను అందింపుచ్చుకోవచ్చని వివరించారు. రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు అప్‌డేట్ అయ్యేందుకు ఈ కార్యశాల ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ ప్రొపెసర్స్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • మంగళవారం 4 మార్చి 2025

# విద్యాసంస్థలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి**




**ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 3(ఆంధ్రజ్యోతి):** ఆధునికత కారణంగా విద్యారంగంలో సంచలన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, అందుకనుగుణంగా సంప్రదాయ విద్యాసంస్థలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సూచించారు. న్యాక్ గుర్తింపు కోసం జరిగే మూల్యాంకన ప్రక్రియలో అధ్యాపకులను సన్నద్ధం చేసేందుకు ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల జాతీయ వర్క్‌షాప్‌ను ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరంతో కలిసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ కొవిడ్ సంక్షోభం విసిరిన సవాళ్లను అధిగమించి విద్యారంగం డిజిటల్ విద్యా విధానాన్ని అందిపుచ్చుకుందని అన్నారు. అధ్యాపకులు సైతం సాంకేతిక సహకారంతో విద్యార్థులకు నైపుణ్యాలను అందించాల్సి ఉందని గుర్తు చేశారు. ఓయూ వీసీ ప్రొఫెసర్ మొలుగరం కుమార్ మాట్లాడుతూ న్యాక్ అక్రిడిటేషన్ నాలుగో సైకిల్‌కు ఈ వర్క్‌షాప్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు అప్‌డేట్ అయ్యేందుకు ఈ వర్క్‌షాప్ ఉపయోగపడుతుందన్నారు. ఓఎస్డీ ప్రొఫెసర్ ఎస్. జితేంద్ర కుమార్ నాయక్, ఐక్యూఏసీ డైరక్టర్ ప్రొఫెసర్ బి.శిరీష్, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ బి.లావణ్య, ఓయూలోని అన్ని విభాగాల డైరెక్టర్లు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## దేశంలో 10% విద్యాసంస్థలకే న్యాక్ గుర్తింపు

**▸ తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు బాలకిష్టారెడ్డి**

హైదరాబాద్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా 1,278 విశ్వవిద్యాలయాలు, 50 వేల కళాశాలలుండగా.. కేవలం 10 శాతం విద్యాసంస్థలకే నేషనల్ అసెస్మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) గుర్తింపు (అక్రిడిటేషన్) ఇచ్చిందని తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి అన్నారు. తెలంగాణలో ఇది కేవలం 12శాతం మాత్రమే ఉందని పేర్కొన్నారు. న్యాక్ గుర్తింపుపై సోమవారం ఉస్మానియా వర్సిటీలో ప్రారంభమైన మూడు రోజుల జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉన్నత విద్యలో నాణ్యతను పెంచేందుకు న్యాక్ గుర్తింపు ఎంతో కీలకమని చెప్పారు. విద్యలో నాణ్యత ఆధారంగా న్యాక్ గుర్తింపు ఇస్తుందని, ఈ దిశగా రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు నాణ్యతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.